GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 28 -09-2024 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# హైదరాబాద్‌ను ముంచెత్తిన మూసీ..




- మూసీ పరివాహక ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్
- ఎంజీబీఎస్‌లో పరిస్థితిని పరిశీలించిన రంగనాథ్
- సహాయక చర్యలను పర్యవేక్షించి.. ం సిబ్బందికి కీలక సూచనలు చేసిన హైడ్రా కమిషనర్
- 30 ఏళ్ల తర్వాత మూసీ ఉగ్రరూపం..
- 13 ఫీట్ల ఎత్తులో పారుతున్న మూసీ నది
- పురానాపూల్ బ్రిడ్జి వద్ద 13 ఫీట్ల ఎత్తులో పారుతున్న మూసీ నది
- 30 ఏళ్ల తరువాత అత్యంత భారీగా మూసీ ప్రవాహం
- మూసీ వరద తాకిడికి మునిగిపోయిన ఆలయాలు.
- శివాలయంపైనే పూజారి కుటుంబం
- వారికి టిఫిన్స్ అందించిన హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది

2లో

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన టౌన్‌ప్లానింగ్ అధికారి రాధాకృష్ణా రెడ్డి

హైదరాబాద్: మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణారెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీకచిక్కారు. వెంచర్‌కు అనుమతి కోసం రూ. 5 లక్షలు లంచం డిమాండ్ చేశారు. ఇప్పటికే రూ.లక్ష అడ్వాన్సుగా తీసుకున్న రాధాకృష్ణ.. శనివారం మరో రూ. 3. 5 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. దీంతో ఆయనను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు.. రాధాకష్ణారెడ్డి ఇల్లు, కార్యాలయంలో సోదాలు నిర్వహిస్తున్నారు.






## వైన్‌షాపుల టెండర్లకు నోటిఫికేషన్

**నిర్మల్, (క్రైమ్ మిర్రర్):** వైన్ షా పు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గ డువు నవంబర్ 30తో ముగియనుంది. 2025-2027 సం వత్సరానికి గాను ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా, జిల్లా స్థాయిలో అధికారులు మద్యం షాపు ల టెండర్ల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లాలోని మం చిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, లక్షెట్టిపేట ఎక్సైజ్ స్టేషన్ల

మిగతా 2లో

- ఒక్కో దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలు
- అక్టోబర్ 23న డ్రా పద్ధతిలో షాపుల కేటాయింపు
- నవంబరు నెలాఖరుకు వరకు పాత లైసెన్స్ గడువు



# హైదరాబాద్ సీపీగా సజ్జనార్

హైదరాబాద్ : రాష్ట్రంలో 23 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్‌గా వీసీ సజ్జనార్ నియామకం అయ్యారు. ప్రస్తుతం సీపీగా కొనసాగుతున్న సీవీ ఆనంద్.. హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. ప్రస్తుతం సజ్జనార్ ఆర్టీసీ ఎండీగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా బదిలీల్లో భాగంగా ఆర్టీసీ ఎండీ పోస్టును నాగిరెడ్డికి కట్టబెట్టారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్ నియామకం అయ్యారు. ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు కట్టబెట్టారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, మల్టీజోన్-2 ఐజీగా డీఎస్ చౌహాన్, విపత్తు నిర్వహణ ఫైర్ డీజీగా విక్రమ్‌సింగ్, పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర బదిలీ అయ్యారు. హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్ఎం విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జీ వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా రవి గుప్తా బదిలీ అయ్యారు.

## హైదరాబాద్‌లో మూసీ వరదలు.. అభిమానులు, జనసైనికులకి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం..

హైదరాబాద్ నగరంలో కొనసాగుతున్న భారీ వర్షాలు, మూసీ నది వరదలపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మరియు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. ప్రజలకు అండగా ఉండే సమయం ఇదేనంటూ, తెలంగాణ జనసేన కార్యకర్తలు బాధితులకు సహాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలోనూ, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ వరదతో ఎం.జి. బస్టాండ్, పరిసరాలు నీట మునిగాయని తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు మొదలుపెట్టాయి. ప్రభుత్వ సూచనలను, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచిస్తున్నారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి, వారికి అవసరమైన ఆహార అందించే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఇప్పటికే దిశానిర్దేశం చేయడమైనది. ఈ క్రమంలో డిప్యూటీ సీఎంవో ఆంధ్రప్రదేశ్ ఎక్స్ ఖాతాలో శనివారం ఉదయం ఓ పోస్టు పెట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ల జలాశయాల్లో వరద నీరు పెరిగింది.

# హైదరాబాద్‌ను ముంచెత్తిన మూసీ..



**హైదరాబాద్, క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి 10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది.



# వైన్ షాపుల టెండర్లకు నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో గత మద్యం పాలసీ మాదిరిగానే ఈ సారి కూడా మొత్తం 73 ఏ4 మద్యం షాపులను ఏర్పాటు చే యనున్నారు. కొత్త లైసెన్స్‌లను లాటరీ పద్ధతిలో ఎం పిక చేసేందుకు అబ్కారీశాఖ ఏర్పాట్లు చేస్తోంది.

**పెరిగిన దరఖాస్తు రుసుము...**

మద్యం షాపుల టెండర్లలో పాల్గొనదలిచే వ్యాపారు లు గతంలో కంటే అధికంగా దరఖాస్తు రుసుము చె ల్లించాల్సి ఉంటుంది. రెండేళ్ల కాలపరిమితితో ఒక్కో షా పునకు దరఖాస్తు చేసేందుకు రూ. 3 లక్షల నాన్ రి ఫండబుల్ ఫీజును ప్రభుత్వం నిర్ణయించింది. మద్యం పాలసీలో దరఖాస్తు రుసుం రూ. 2 లక్షలు ఉండగా, ఈసారి అదనంగా లక్ష రూపాయలను పెంచింది. జిల్లా లో మద్యం వ్యాపారం లాభసాటిగా ఉండటంతో గతం లో మాదిరిగానే ఈ సారి కూడా లిక్కర్ వ్యాపారులు పోటీపడే అవకాశాలు ఉన్నాయి. మద్యం దుకాణాలకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించడంతో దరఖాస్తు చేసేం దుకు అవసరమైన సొమ్మును సమకూర్చుకునే పనిలో వ్యాపారులు నిమగ్నమయ్యారు. వ్యాపారులు కొంత మంది కలిసి సిండికేటుగా ఏర్పడి ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు చేసేందుకు మంతనాలు జరుపుతున్నారు. అయితే ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చే సుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించడంతో ద రఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికా రులు భావిస్తున్నారు. వైన్ షాపుల టెండర్లలో పాల్గొనదలిచే వ్యాపారులు ఈ నెల 26 నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు దరఖా స్తు చేసుకోవలసి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ




ముగి యగానే, సంబంధిత వ్యాపారుల సమక్షంలో అదే నెల 23వ తేదీన లక్కీ డ్రా నిర్వహించి దుకాణాల లబ్ధిదా రులను ఎంపిక చేస్తారు. లక్కీ డ్రా విజేతల కొత్త దుకా ణాలకు లైసెన్స్ కాలపరిమితి డిసెంబరు 1వ తేదీ నుం చి ప్రారంభమై 2027 నవంబరు 30 వరకు అమలులో ఉండనుంది. డిసెంబరు ఒకటవ తేదీ నుంచే దుకాణా ల్లో మద్యం విక్రయాలు జరిపేందుకు అవకాశం ఉంది. జిల్లాలో మద్యం షాపులకు రిజర్వేషన్లు గత మద్యం పాలసీకి భిన్నంగా వివిధ కేటగరీల దమాషానా షాపు లు కేటాయించనున్నారు. జిల్లాలో మొత్తం 73 మద్యం షాపులు ఉండగా మొత్తంగా 30 శాతం రిజర్వేషన్ అ మలు చేయనున్నారు. ఈ క్రమంలో 22 దుకాణాలను వివిధ వర్గాల వారికి రిజర్వు చేయనున్నారు. రిజర్వేషన్ల దామాషా ప్రకారం ఎస్సీ సామాజిక వర్గాలకు 10, ఎస్టీ లకు 06, గౌడ కులస్థులకు గరిష్టంగా 06 శాతం షాపు లు కేటాయించనున్నారు.

# గ్రీన్ గ్రోవ్ హైస్కూల్ లోభక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం



### ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి తేది.స్థానిక గ్రీన్ గ్రోవ్ హైస్కూల్ లో చిట్యాల భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు జెల్లా మనోహర్ అధ్యక్షతననిర్వహించబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములుమాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారని,తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాడారని చాకలి ఐలమ్మ పోరాటంలో ఆమెపై పెట్టిన కేసులను మరియు సాయుధ పోరాటంలో జైలు పాలైన వారందరి కేసులపై న్యాయవాదిగా పనిచేశారని వెట్టి చాకిరి నిర్మూలన కోసం భూమి భుక్తి విముక్తి పోరాటంలో పాల్గొన్నారని తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించి రాజకీయ నాయకుడిగా రాజనీతిజ్ఞుడుగా విశేష కీర్తి పొంది చరిత్ర పుటల్లో ఎక్కిన ప్రజ్ఞాశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఉద్యమాలే జీవితంగా బతికి తన సర్వస్వాన్ని ప్రజల కోసం ధారపోసిన దీశాలి అని తెలంగాణ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకోవడమే కాకుండా తెలంగాణ వచ్చేవరకు ఏ ఒక్క పదవిని తీసుకోనని చెప్పి ఆచరించిన మహా నిష్కాగరిష్టుడు బాపూజీ అని పేదలపై పెత్తందారి అరాచకాలకు వ్యతిరేకంగా శ్రమించారని, ఆయన చేసిన ప్రధాన సేవల్లో చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేయడం పని కల్పించడం వలసలు నివారించటం చేశారని అనేక వృత్తి సంఘాలను ఏర్పాటు చేసి సహకార సంఘాలను అభివృద్ధి చేశారని 96 సంవత్సరాల వయస్సులో ఢిల్లీలో నిరాహార దీక్ష చేశారని రాజకీయ నిబద్ధత సేవలో నిబద్ధత మాటల్లో నిబద్ధత ఆచరణలో నిబద్ధత కలిగి ఉన్న ఏకైక వ్యక్తి అని భారత్ చైనా యుద్ధంలో గాయపడిన సైనికులకు ఆయన సతీమణి డాక్టర్ గా సేవలందించారని కొండా లక్ష్మణ్ బాపూజీని కులం వరకు పరిమితం చేయడం మంచిది కాదని ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆయన జయంతిని అన్ని వర్గాల వారు జరిపి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని చిన్న కొండూరు ఎమ్మెల్యేగా పనిచేసిన కొండా లక్ష్మణ్ మన జిల్లాతో ఎక్కువ సంబంధాలు కలిగి ఉన్నాడని తెలంగాణ చరిత్రలో ఆయన పేరు శాశ్వతమని స్వచ్ఛమైన రాజకీయాలకు ప్రతిరూపమని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం, కోశాధికారి కుకుడాల గోవర్ధన్, గౌరవ సలహాదారులు జెల్లా సత్తయ్య, గంజి అంజయ్య, కృష్ణయ్య,మిర్యాల ప్రకాష్, సంగిశెట్టి మనోహర్, సదానందం, సూరెపల్లి సత్యనారాయణ ,గుర్రం బిక్షపతి, తడక మురళీధర్ , పిల్లల మర్రి కృష్ణ ,గండూరి రమేష్, రచ్చ దామోదర్ ,గుజ్జరి యాదగిరి ,మిర్యాల గోవర్ధన్ ,గంజి యాదగిరి ,తాటి సాయి వర్ధన్, కైరంకొండ భాస్కర్, పెండెం చండీకేశ్వర్,గండూరి భానుకృష్ణ,గండూరి శ్రీనివాస్ మొదలగువారు పాల్గొన్నారు.

# శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు

### ఆరో రోజుకు చేరిన ఉత్సవాలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా పసుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. బెల్లం పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. ఉత్సవాల నిర్వహణకు చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన దుబ్బాక అమరేందర్ రెడ్డి విరాళాన్ని అందజేశారు. శనివారం అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన ఆయనకు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు... గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఆశీర్వచనం అందజేశారు. అలాగే హెచ్.పీ గ్యాస్ డీలర్ గోవర్ధన్, నరేంద్ర ఎలక్ట్రికల్స్ అధినేత వలకీర్తి రమేష్, నరేష్ దంపతులను ఆలయ కమిటీ సత్కరించింది. మహిళలు హాజరై కుంకుమార్చనలు చేశారు. సహా అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, సేవకులు రేగొండ వేణుమాధవ్, రుద్రారపు జ్యోతి, కుమ్మరి దేవి, తడక కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.



# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు

### నియోజకవర్గం మైనార్టీ నాయకుడు -యండి రహీం షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 27(క్రైమ్ మిర్రర్) :** కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల సందర్భంగా నగరంలోని సచివాలయం ఎదుట ఉన్న కొండ లక్ష్మణ్,బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు రాజకీయనేత, ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు ఉద్యమాలు మరువలేనివి అని అన్నారు.





# పిట్లంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నీలకంఠి సంతోష్ మాట్లాడుతూ....బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మూడు తరాల ఉద్యమ నేత మాజీమంత్రి,తెలంగాణ కోసం పదవులను త్యాగం చేసిన మొదటి వ్యక్తి పీడిత ప్రజల పక్షపాతి కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆకుల లక్ష్మణ్ యాదవ్,యూత్ అధ్యక్షుడు కాటేపల్లి హనుమాన్లు,మండల యూత్ ఇన్చార్జ్ గొల్ల సాయి కిరణ్,బీసీ సంఘం మండల ఉపాధ్యక్షులు,చేనేత సంఘం అధ్యక్షులు సనపుల మధు కృష్ణ,సోషల్ మీడియా ఇన్చార్జ్ అప్రోజ్,మరియు సీనియర్ బీసీ నాయకులు నీలకంఠ, సమాజం అధ్యక్షులు మరగల దయానంద్, రామగౌడ్, సత్యనారాయణ గౌడ్ బత్తిని జగదీష్, చాకలి అశోక్ రాజ్,చేనేత సంఘం సభ్యులు మనోహర్ రామ్ లోక, మరగల సుభాకర్ గణేష్, శ్రీకాంత్ వెంకటేష్,చుక్క శ్రీనివాస్, గుర్రపు విఠల్,అజ్జ సిద్దార్థ,మరగల పృథ్వి మరియు కుమ్మరి హన్మంతు రావు,కాశి రెడ్డి,హరిసింగ్,మెగవత్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన శరత్ కుమార్ రెడ్డి

**పరిగి క్రైమ్ మిర్రర్:** పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఘణపురం నర్సింలు కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న కేవిఎస్ఆర్ ట్రస్ట్ శరత్ కుమార్ రెడ్డి అందుబాటులో లేకున్నా తన అనుచరులతో కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, శివయ్య, వెంకటయ్య, శేఖర్, గోపాలకృష్ణ, లక్ష్మయ్య, వెంకట్ రాములు, మల్లేష్,సారంగి, లాలెందర్,శ్రీనివాస్,శ్యాము, వెంకటయ్య, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** స్వా తంత్ర సమరయోధులు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు తెలంగాణ సాయుధ పోరాట యో ధులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కందిమల్ల శిప్పాల్ రెడ్డి మర్రి జలంధర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంం లింగస్వామి గ్రామ కార్యదర్శి కంచర్ల గౌతంరెడ్డి పొట్లపల్లి చిన్నస్వామి ఏర్పుల నరసింహ రవీందర్ రెడ్డి ఆవుల జానయ్య బుంగపాట్ల తిమ్మయ్య గుండెబోయిన నరసింహ చేకూరి మల్లేష్ గుజ్జరి యాదగిరి గంజి శీను జెళ్ల నరసింహ వడ్డేపల్లి మురళి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## నార్ముల్ డైరెక్టర్ గా కర్నాటి జయశ్రీ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం డైరెక్టర్ గా చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి జయశ్రీ ఉప్పల వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. నార్ముల్ డైరెక్టర్ పదవి కోసం శనివారం నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున జయశ్రీ పోటీ చేసి గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సమస్యలను పరిష్కరించి, నార్ముల్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గణం నర్సింహ్మా కురుమ దంపతులు



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నదాన ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రోత్సవాలు భాగంగా ఐదో రోజు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ దంపతుల కుటుంబ సమేతంగా విచ్చేసి కుంకుమ అర్చనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి అమ్మవారి దీక్షపరులు, భక్తులు, ఆశ్రమ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక

- ఖమ్మం జిల్లా పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు
- ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రాష్ట్రానికి ప్రత్యేకమైన సాంప్రదాయ పండుగ బతుకమ్మను శ్రీ చైతన్య కళాశాలలో ఘనంగా నిర్వహించారు. శ్రీ చైతన్యఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య ప్రిన్సిపాల్ డాక్టర్ జై లక్ష్మీనారాయణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక అని, పర్యావరణానికి మేలు చేసే పూలతో చేసే ఈ వేడుక ప్రకృతిని కాపాడే ప్రాముఖ్యతను తెలుపుతుంది అన్నారు. రాష్ట్ర ఆడబిడ్డల ఆరాధ్యదేవత అయిన గౌరి దేవిని పూలతో అలంకరించిన బతుకమ్మతో విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో పాటలు పాడుతూ, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొనడం మన సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనంగా ఉంది అని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని,బతుకమ్మను వెయ్యేళ్లుగా తెలంగాణలో జరుపుకుంటున్నారు అని ఇది తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా నిలిచింది అని,బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ అని



ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి, మహిళలు విద్యార్థినిలు సమూహంగా పాటలు పాడుతూ ఆడిపాడడం ద్వారా ఐక్యతను, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తుంది అని అన్నారు.కళాశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి బతుకమ్మను ఆడుతూ పాటలు పాడి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,డాక్టర్ ప్రణతి,డాక్టర్ జ్యోతి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి సుదర్శన్,ఎలక్ట్రానిక్స్ విభాగ అధిపతి డాక్టర్ రాజేష్,ఎలక్ట్రికల్ విభాగ అధిపతి సిహెచ్ కృష్ణ ప్రసాద్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మరయు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి కుమార్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విల్సన్ మాట్లాడుతూ బతుకమ్మ పండగ తెలంగాణ ప్రజలకు ఒక పవిత్రమైనదని ఈ పండగ ప్రకృతిలోని పువ్వులను దేవతగా అలంకరించి జరుపుకోవడం ఒక గొప్ప విషయమని ఈ పండగ ప్రజలందరికి గొప్ప బ్రతుకుని ఆనందాన్ని ప్రసాదించాలని, బతుకమ్మ , దసరా శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రంలో అధ్యాపకులు, విద్యార్ధులు బతుకమ్మ పాటలతో ఆనందంగా కోలాటాలతో నృత్యాలు ప్రదర్శించారు.





## గట్టుప్పలలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**గట్టుప్పల, క్రైమ్ మిర్రర్:** గట్టుప్పల మండల కేంద్రంలో బాపూజీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు నామని. జగన్నాథం , మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, పద్మశాలి యువజన సంఘ అధ్యక్షుడు పున్న కిషోర్, మండల కార్మిక సంఘ అధ్యక్షుడు గంజి కృష్ణయ్య, తిరందాసు రాములు, నామని బుచ్చయ్య, సామల యాదయ్య, చెరిపల్లి సత్తయ్య, గంజి రాములు,రాపోలు మార్కండేయ, జెల్ల మారయ్య, చెరిపల్లి ఆంజనేయులు, అందె రాము, కర్నాటి వెంకటేశం, బావండ్ల శ్రీనివాస్, చిలుకూరి అంజయ్య, కర్నాటి వెంకటేశ్వర్లు ,కర్నాటి శ్రీనివాస్ ,నారని జగన్, పున్న ఆనంద్, కర్నాటి గణేష్ , ఏలా శివ శంకర్, చెరిపల్లి నగేష్ పాల్గొన్నారు .

## సంస్థాన్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి ఉత్సవాలు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 27(క్రైమ్ మిర్రర్):** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం గైర్ ముల్కీ ఆందోళన తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ దేశానికి చేసిన సేవలు అమోఘమని చేనేత కుటుంబంలో జన్మించడం చాలా గౌరవ కారణమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం సభ్యులు గర్దాస్



రాఘవేంద్ర, సూరపల్లి గణేష్,సింగం భాస్కర్, సంగిశెట్టి నరేష్, గుర్రం సత్యనారాయణ, గంజి రాజేష్, దోర్నాల శివ స్వామి, పద్మశాలి యువజన సంఘం సర్వ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన బాటలో పయనించాలి

**చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన బాటలో మనమంతా పయనించాలని చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య అన్నారు. శనివారం చండూరు మార్కండేశ్వర ఆలయం వద్ద ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బిక్షమయ్య మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంతా కలిసి చౌరస్తాకు వెళ్లి ఆచార్యకొండ లక్ష్మణ్ బాబుజి విగ్రహానికి పూలమాల వేసిన ఇవ్వాలనిపించారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం, కోడిగిరి బాబు, గంజి శ్రీను, రావిరాల నగేష్, డాక్టర్. కోడి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం,పున్న బిక్షమయ్య, రాపోలు సత్యనారాయణ, కర్నాటి శ్రీనివాసులు,చిట్టిపోలు వెంకటేశం, అంజయ్య, గోపయ్య, చెరుపల్లి రమేష్,గంజి వెంకటేశం, చెరుపల్లి కృష్ణ,రాపోలు ప్రభాకర్,రాపోలు జగదీశ్వర్,సంగేపు శ్రీనివాసులు, ఏలె శ్రీనివాసులు, కలిమి కొండ మహేష్, గంజి గంగాధర్, గంజి బిక్షం, గంజి అశోక్ పాల్గొన్నారు.

# సమిష్టిగా ఉండండి – సమస్యలపై పోరాడండి

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**ఎల్బీ నగర్( క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా జరిగిన ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సానెం శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణగౌడ్ గడ్డం తదితరులు శనివారం ఎల్బీనగర్ లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కమిటీలలో కొత్తగా ఎన్నికైన సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి, ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యతను, పనిలో పట్టుదలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కర్తవ్యాలను నెరవేర్చి సంఘం ప్రతిష్టలను పెంచాలని ఆయన కోరారు. జిల్లా కమిటీలో ఎన్నికైన ఎల్బీ నగర్ నాయకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అశోక్, ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కోశాధికారి పర్వతాలు నంబి, సలహాదారు కిరణ్, గిలకత్తుల శ్రీనివాస్ గౌడ్, యాకన్నలు పాల్గొన్నారు..



# చండూరులో చేనేత కార్మికుల వినూత్న నిరసన

**చెవిలో పువ్వులు పెట్టుకొని లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి వినతి**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీకి చెందిన చేనేత కార్మికులు తమను ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తుందని తమగోడు పట్టడం లేదంటూ... ప్రభుత్వ హామీలు చెవిలో పూలు పెట్టినట్లుగానే ఉందంటూ... శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చెవిలో పూలు పెట్టుకొని ప్రభుత్వం ఎలాగో మా గోడు వినడం లేదని మా గోడు మీరైనా ప్రభుత్వానికి తెలియజేయండి అంటూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చారు



**వినతి పత్రం లో ఏముందంటే....**

శ్రీయుత గౌరవనీయులైన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారికి నమస్కరించి వ్రాయునది ఏమనగా.అయ్యా మేము అనగా చేనేత కార్మికులం... ఈ ప్రభుత్వం మమ్మల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని తెలియజేసుకుంటున్నాం. రుణమాఫీ చేస్తామని చెప్పి 9 నెలల క్రితం జీవో విడుదల చేసిన ప్రభుత్వం నేటికీ ఆ రుణమాఫీ కాగితాలకే పరిమితం అయిపోయింది. అసలు మాఫీ వస్తుందననే నమ్మకం రోజురోజుకు సన్నగిల్లుతోంది.ఇక చేనేత భరోసా కింద నెలకు 2,000 ఇస్తామన్న ప్రభుత్వం అనేక కొర్రీలు పెట్టింది.. అయినా కార్మికులు వారు అడిగిన పత్రాలన్నీ సమర్పించారు అయినా నేటికి అతిగతి లేదు.ఇతర ఏ రంగానికి లేనివిధంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి అనేక మందికి జియో ట్యాగ్ లు కట్టు చేశారు. ప్రతినెల త్రిఫ్ట్ ఫండ్ పైసలు బ్యాంకులో కార్మికుల జమ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్డి 2 డబ్బులు 5నెలలుగా పెండింగ్లో ఉన్నాయి... అసలు పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేస్తుందా? లేదా? అనే అనుమానాలు కార్మికులు వ్యక్తం చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు ఉన్నాయి... దయచేసి తమరు ఈ ప్రభుత్వ పెద్దలకు కానీ మంత్రులకు, ముఖ్యమంత్రికి గాని కలలో వెళ్లి వారి కళ్ళు తెరిపించాలని కోరుకుంటున్నాం..

# ఒంటరిగా జీవిస్తున్న వృద్ధుల సంక్షేమం కోసం రాచకొండ పోలీసుల ప్రత్యేక కార్యక్రమం

**ఒంటరి జీవితాలకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ రక్షణగా ఉంటుంది : ఇన్స్పెక్టర్ సుధాకర్**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** పోలీసులు సమాజంలో శాంతిభద్రతలను కాపాడటానికి, నేరాల నివారణలో బిజీగా ఉంటూ కూడా ఎంతో మంది వివిధ కారణాలవల్ల ఒంటరిగా జీవిస్తున్న వారిని గుర్తించి వారి వివరాల సేకరణతో తరచుగా కలుసుకొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని నివారించడమే కాకుండా వారి సంరక్షణ సంక్షేమం కోసం రాచకొండ పోలీసుల ప్రయత్నాలను మనమంతా అభినందించాల్సిన విషయం. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పర్యవేక్షణలో వృద్ధుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రారంభమైంది. ఈ ప్రయత్నం క్రింద, రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధుల సంరక్షణ మరియు రక్షణను నిర్ధారించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, డిఎస్ఐ కోటేశ్వర్ రావు, ఎస్ఐ సుధాకర్, ఎస్ఐ ప్రసాద్ లు కలిసి ఎర్రకుంట, షాహీన్ నగర్, అల్ జబ్రీ కాలనీ మరియు బాలాపూర్ మల్లాపూర్ ప్రాంతాలను సందర్శించి ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులను వ్యక్తిగతంగా కలుసుకొని వృద్ధుల క్షేమాన్ని అడిగి తెలుసుకోవడమే కాకుండా, వారి ఆరోగ్య పరిస్థితులు మరియు అవసరాలను పరిశీలించి, తినే ఆహారం మరియు పానీయాలకు సంబంధించిన నిత్యావసర వస్తువుల కిట్లు అందజేశారు. దీని వలన వృద్ధుల్లో నమ్మకం మరియు ధైర్యం పెరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఒంటరిగా జీవిస్తున్న వృద్ధుల భద్రత మరియు సంక్షేమం కోసం పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సామేల్

**టనూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 27 మందికి కళ్యాణ లక్ష్మి, 22 మందికి సీఎం సహాయనిధి చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేరేంటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి పథకం ఆసరాగా ఆదుకుం టుందని, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కొనసాగిస్తుందని తెలిపారు.ఈనాటీ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో పి.సునీత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,పాల్వాయి నాగరాజు,పసుల అశోక్ యాదవ్, దరిపెల్లి వీరన్న, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్,చంటి చౌహాన్, మద్రు ప్రసాదరావు,తదితర నాయకులు, అధికారులు ఉన్నారు.





# లలిత త్రిపుర సుందరిదేవి అవతారంలో అమ్మవారు

- గ్రామ మహిళలచే కుంకుమ అర్చన కార్యక్రమం

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామంలో శ్రీ విజయదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గ శరన్నవరాత్రుల సందర్భంగా 6 రోజు అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలచే కుంకుమ అర్చన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ - శ్రీరాములు అందెల

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం మండల కేంద్రంలో ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పదవులను సైతం లెక్కచేయని త్యాగాధనుడు, మలిదశ తెలంగాణ ఉద్యమ మార్గదర్శి, బడుగు బలహీన వర్గాల చైతన్యానికి ఆత్మ గౌరవానికి ప్రతీక బాపూజీ గారని కొనియాడారు. అనంతరం పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ మండల ఎంపీపీ కుండే వెంకటేష్, జిల్లా దిశ కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజు ముదిరాజ్, మండల్ మాజీ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, చింటూ, పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నదాన ఆశ్రమంలో దుర్గాదేవి ఉత్సవాలు

- శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు
- మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నదాన ఆశ్రమంలో 6వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాదల సేవ కూడా చేపట్టడగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి భక్తులు పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు.



# కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





- లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు
- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత 6 రోజులుగా 37వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళ సంఘం ఆధ్వర్యంలో 108 మంది మహిళలచే ఏర్పాటు చేసిన మణిద్వీప వర్ణన పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు, సంఘం నాయకులు పూర్ణ కుంభం, సన్నాయి మేళంతో స్వాగతం పలికారు. దేవలయంలో ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం అభినందనీయమని, ఈ ఉత్సవాలు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఆనతరం ఎమ్మెల్యే, బాలాజీ సింగ్, ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ లను దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆదే విధంగా భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కే గోవర్దన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బడంగ్పేట్ మున్సిపల్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి తెలంగాణ ఉద్యమంలో తన భాగస్వామ్యాన్ని నిలిపిన మహానాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను అందరూ స్మరించుకుని, బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసిన సేవలను మననం చేసుకున్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సామాజిక ప్రశాంతత, ఐక్యతకు కృషి చేయాలని మున్సిపల్ అధికారులు సందేశం అందించారు. ఈ యొక్క కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ సరస్వతి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జాన్ కృపాకర్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ వో వేణుగోపాల్ రెడ్డి, ఎఈ హరీష్ , సీనియర్ అసిస్టెంట్ మమత రెడ్డి, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ కాత్యాయని దేవిగా అమ్మవారి అలంకారణ

- ముఖ్య అతిథిగా మాజీ జాతీయ బీ.సీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి

**అమనగల్ క్రైమ్ మిర్రర్ :** పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయదేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ కాత్యాయణి దేవి గా అమ్మవారు దర్శనమిచ్చారు. కోట అనిత,రాజేష్ దంపతులు, గుర్రం శైలజ రామకృష్ణ దంపతులు పూజ కార్యక్రమంనిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీ.సీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కి ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ,జగదీష్ శర్మతో కలిసి పద్మశాలి సంఘం నాయకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణయ్య కార్యదర్శి అవ్వారి శివలింగం,కోశాధికారి సత్యరాములు,యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకు రవి,కార్యదర్శి గుద్దేటి మహేష్ నేత,మహిళ సంఘం అధ్యక్షురాలు.అప్పం అలివేలు,పద్మశాలి సంఘం నాయకులు మాజీ వైస్ చైర్మన్.భీమనపల్లి దుర్గయ్య అప్పం శ్రీను యాదగిరి మసున గిరి గాజుల శ్రీను,మసున మురళీధర్ ఎంగలి ప్రసాద్, ఎంగలి శ్రీధర్, భద్రయ్య చిలివేరి వాసు యాదయ్య,



కోటఅశోక్ కోట రాఘవేందర్,చెరుకు యాదయ్య నారాయణ, చెరుకు తిరుమలేష్, సిరందాసు గోపి,కోట వివేక్,గుజ్జరి ప్రవీణ్, గుర్రం సురేష్,అరుగొండ మధు,బావాండ్ల శంకర్ సిరందాసు నగేష్, గోలి శ్రీను, మసునశ్రీను రమేష్,అంకంసత్యం, శివ, మహిళలు భక్తులు, పద్మశాలి సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దుర్గామాత నవరాత్రి పూజ మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేల్మేటి అమరేందర్ రెడ్డి(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

# రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం.



- రిజర్వేషన్ ల పై న్యాయపోరాటం చేస్తాం.
- శంకర్ పల్లి మండల బీసీ సేన అధ్యక్షులు కావలి రవీందర్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు సరైన న్యాయం జరగలేదు అని,దామాషా పద్ధతిన ఎక్కువ సంఖ్యలో ఉన్న బీసీలకు తక్కువ సంఖ్యలో రిజర్వేషన్ లు కల్పించడం ముమ్మాటికీ బీసీలకు అన్యాయమే జరిగుతుంది. గ్రామాల వారీగా జనాభా ని పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్లు ఖరారు చేస్తే అందరికీ సమన్యాయం జరుగుతుంది.ఈ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ ఒకసారి ఆలోచించి బీసీ జనాభాను బట్టి రిజర్వేషన్లు విడుదల చేయాలి లేకపోతే అన్ని బీసీ సంఘాలను కలుపుకొని న్యాయ పోరాటం చేస్తామని శంకర్పల్లి బీసీ సేన మండల అధ్యక్షులు కావలి రవీందర్ యాదవ్ అన్నారు.

## దోమలో గుట్కా పాన్ మసాలా పట్టివేత

- దోమ ఎస్ఐ వసంత్ జాదవ్




పరిగి నియోజకవర్గం దోమ మండల కేంద్రంలో గుట్కా మరియు పాన్ మసాలా అమ్ముతున్నారు అని సమాచారం మేరకు దోమ ఎస్ ఐ వి. వసంత్ జాదవ్ పక్క సమాచారంతో పోలీస్ సిబ్బందితో దోమ గ్రామంలోని శ్రీ విరభద్ర కిరణం దుకాణం నందు తనిఖీ చేశారు.. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే గుట్కా మరియు పోగాకు మరియు ఇతర పాన్ మసాలాలు దొరికాయి. వాటిని స్వాదినం చేసుకొని కిరాణం షాపు యజమానిపై కేసు .ఎస్ ఐ. కేసు నమోదు చేశారు. యువత గుట్కా పాన్ మసాలాలు తిని ఆరోగ్యం పాడు చేసుకోవద్దు అని .ఎస్ ఐ. వసంత్ జాదవ్ తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సునీత మాట్లాడుతూ.. ఎంపీడీవో పి.సునిత మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని. నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో ఎంపీఓ శశికళ సూపరింటెంట్ రామకృష్ణ, పంచాయితీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## నవరాత్రి ఉత్సవాలలో మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్ లోని పోచమ్మ తల్లి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బంగారి ప్రభాకర్, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, రవి, అర్జున్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ నగర్ లో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను యువత కొనసాగించాలి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో ఏర్పాటుచేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కాశిగారి యాదగిరి హాజరయ్యారు. అనంతరం బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ కాశిగారి యాదగిరి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సమాజ సేవ, విద్యా వ్యాప్తి, సాంఘిక సంస్కరణల కోసం చేసిన కృషిని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను ఈ తరం యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోట జగదీష్, గద్దె కృష్ణ, గద్దె యాదగిరి, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, మామిడిశెట్టి శ్రీనివాస్, గంజి ధనంజయ్, శిరం దాస్ ప్రభాకర్, ఉడుత సురేష్, కర్నాటి శ్రీనివాస్, ఏర్వ మహేష్, యాదగిరి భాస్కర్, గోపాల్, రాంచందర్, పిస్కె భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలి

టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (క్రైమ్ మిర్రర్):** దుర్గామాత అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లో శివధల్ యువసేన ప్రతినిధి కైత సిరి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి మండపాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ చౌదరి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు బండి రమేష్, శివ చౌదరికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్న సమారాధ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ లోక శాంతి కోసం దేవీ నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మవారిని కొలుస్తారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ సంధ్య, గోపి, ప్రతాప్ రెడ్డి, శివారెడ్డి, కోటిరెడ్డి , రాకేష్ దత్తాత్రేయ, వినయ్, జయ, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు సమకూర్చుతాం

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ పండుగను జరుపుకోవాలి

ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను సమకృస్తామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా నిర్వహించే బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఈసారి కూడా అంబీర్ చెరువు కట్ట మీద ఘనంగా నిర్వహించే విషయమై ఉత్సవాలు నిర్వహించే ప్రాంగణా స్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ, దసరా ఉత్సవాలకు వారి సౌకర్యార్థం అవసరమగు అన్ని ఏర్పాట్లను అందిస్తామని అన్నారు. మైదానాన్ని గుంతలు లేకుండా చదునుచేసి, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంబిర్ చెరువు కట్ట పైన జెసీబీ తో చదును చేసి ఉత్సవాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని అన్నారు. ఉత్సవాలు జరిగే ప్రాంగణాన్ని, పరిసర ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించి బతుకమ్మ ఆడే మహిళల కోసం సిద్ధం చేస్తున్నామని తెలియచేసారు. అలాగే చెరువులో అక్కడక్కడ ఉన్న గుర్రపు డెక్కను కూడా ఎంటమాలజి సిబ్బందితో తొలగిస్తామని అన్నారు. మనంసుందరం కలిసి ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, విఠల్, భాస్కర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, కె.నరసింహులు, సిద్ధయ్య, రాంచందర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా వేమూరి శంకర్ గౌడ్

శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమారు పూల గుచ్చము ఇచ్చి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు, మండలి దయాకర్, మోకా నాని, కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, నాగేంద్ర, కాకుమాను లక్ష్మణరావు, గడ్డం కిషోర్, నాగరాజు, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీశైలం భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి కృపాకటాక్షములు ప్రజలందరిపై ఉండాలి

తండ్రి పేరుతో ఆలయానికి వసతి గృహం కట్టించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంబ ఆలయంలో తన తండ్రి కీర్తిశేషులు మాధవరం శివయ్య, నారాయణరావు పేరు మీద కట్టించిన నూతన వసతి గృహాన్ని శనివారం శుభముహూర్తాన కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూకట్ పల్లి నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షములతో ప్రజలు తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరిస్తున్నారని తనవంతుగా ప్రజలకు ఉపయోగపడే విధంగా తండ్రి పేరుమీద ఈ వసతి గృహం కట్టించి దేవస్థానానికి అందించడం జరిగిందని తెలిపారు. ఆ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.





## విశ్వనాథ్ పూర్ వాగులో పడి వ్యక్తి మృతి..

**క్రైమ్ మిర్రర్:కొందుర్గు:** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం విశ్వనాథ్ పూర్ గ్రామ పరిధిలో శుక్రవారం వాగులో పడి దస్తగిరి అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ సంఘటనపై మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు మృతదేహాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట శనివారం ఉంచి ధర్నాకు దిగారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వంచే తక్షణమే ఆర్థిక సహాయం అందించి, రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గ్రూప్ వన్ ఫలితాలలో డిఎస్పీగా సెలెక్ట్ అయిన దేవరకొండ అమ్మాయి..

- 81 వ ర్యాంకు సాధించిన రావిరాల వీరేందర్ సౌజన్యల కుమార్తె యశస్విని...

**దేవరకొండ టౌన్ సెప్టెంబర్ 27 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణానికి చెందిన పద్మశాలి కీ :శే : రావిరాల రాఘవులు కుమారుడు రావిరాల వీరేందర్ సౌజన్యల (ఉపాధ్యాయుల) కుమార్తె రావిరాల యశస్విని ఇటీవల విడుదలైన గ్రూపు వన్ ఫలితాలలో 81 ర్యాంకు సాధించి డిఎస్పీగా ఎంపికయింది. శనివారంరోజు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పద్మశాలి సంఘం నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు యశస్వినికి శుభాకాంక్షలు అభినందనలు మరియు దీవెనలు అందించారు.. పద్మశాలి బిడ్డ యశస్విని ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలియజేశారు..



## దేశవ్యాప్తంగా పద్మశాలీలను సంఘటితం చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీకే దక్కుతుంది

- తెలంగాణ సాధన కోసం తన జీవితాంతం పోరాడిన మహానుభావుడు కొండా లక్ష్మణ్
- ప్రజల పక్షపాతిగా నిబద్ధత కలిగిన గొప్ప నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ
- పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, ఉద్యమకారుడిగా, ప్రజాస్వామిక మానవతావాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ లో కొండా లక్ష్మణ్ బాపూజీ110 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల కోసం, తెలంగాణ సాధన కోసం, తన జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ గర్వించే గొప్ప నేత అని, ఉద్యమకారుడిగా, ప్రజాస్వామిక వాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడుగా పలుపార్శ్వాలతో కూడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. సాయుధ పోరాట కాలంలో చాకలి ఐలమ్మతో సహా పలువురికి న్యాయవాదిగా సేవలందించి వారి తరఫున న్యాయపోరాటం చేసిన ప్రజాస్వామిక వాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం, తన జీవితకాలం కృషి చేసారని తెలిపారు. బహుజన నేతగా దేశవ్యాప్తంగా పద్మశాలీలను సంఘటితం చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీకే దక్కిందని తెలియచేసారు. బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేసారని, తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్ఫూర్తి, మలి దశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి వున్నదని, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. రాష్ట్ర ఉద్యానవన విశ్వ విద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవించుకున్నామన్నారు. చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరుతో అవార్డులను అందజేస్తూ, చేనేత కార్మికులైన పద్మశాలీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, మహమ్మద్, కరీం, బిక్షమయ్యా, ఆంజనేయులు, ప్రకాష్, శివశంకర్, వంగరి విష్ణు, రాములు, వెంకటేశ్వర్లు, నవీన్, నర్సింగరావు, వెంకటనర్సింహ్మ, మోహన్, శ్రీనివాస్, నోముల ఆంజనేయులు, దయానంద్, వేలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈజీఎస్టిని తగ్గించారు

- వాహనాల ధరలు తగ్గడం వల్ల సామాన్య ప్రజలు కూడా కొత్త వాహనాలను కొనుగోలు చేసే అవకాశం ఉంది
- మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నులు తగ్గించిన సందర్భంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కూకట్ పల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా శుక్రవారం రాత్రి కూకట్ పల్లి 'వై' జంక్షన్ వద్ద ఉన్న పలు వ్యాపార సంస్థల మోటార్ వెహికల్స్ షోరూమ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డీలర్స్, కస్టమర్స్ తో మాట్లాడి జీఎస్టీ తగ్గుదల వల్ల కలిగే లాభాల గురించి అడిగి తెలుసుకుని, తగిన వివరాలు వారికి క్లుప్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ “ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వ్యాపార వర్గాలకు, వినియోగదారులకు సమానంగా లాభదాయకమవుతుందని అన్నారు. వాహనాల ధరలు తగ్గడం వల్ల సాధారణ కుటుంబాలు కూడా సులభంగా కొత్త వాహనాలను కొనుగోలు చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ఎంపీ కి డీలర్స్,



కస్టమర్స్ ను పరిచయం చేశారు. అనంతరం ఈటల రాజేందర్ కూకట్ పల్లీ బీజేపీ నాయకులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, నియోజకవర్గ పరిధిలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.